## పెళ్ళంటే విముఖత చూపించే ఆమెలో దాగివున్న ఆ రహస్యం?

# ఒరే! మీరెళ్ళండి!

### గంటి రమాదేవి కథ

ఆరహస్యం ఆమెకు మాత్రమే తెలుసు!

దుర్భేద్యమైన ఆమె మనసు పొరల నుండి దాన్ని ఎవ్వరూ బయటకు తీయలేదు!!

ఆడవాళ్ళ నోటిలో మవ్వుగింజ 'నానదు' అన్న నానుడికి ఆమె ఎక్సెప్షన్!

ఏమో! తమ పర్సనల్ విషయాల్లో ఇది వర్తించక పోవచ్చు.

జ్వాలాముఖిలో రగులుతున గంధకం ఎప్పటికో బయటపడక మానదు.

రగులుతున్న మనోజ్వాల మనసు పొరలను కరిగించి ఆ రహస్యాన్ని బయట పెడుతుందా!

* * * *

విరబూసిన నందివర్ధనంలా వుంటుంది అనసూయ. చదువులోనే అంతర్లీనంగా కాంతి వుంది. పైగా సహజంగా వచ్చిన వర్చస్సు ఒక్కసారి చూసి మర్చిపోలేరు ఎవరూ.

ఆదరాబాదరా ఆమె పెళ్ళి ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి.

"నా కిష్టం లేదు— ఇక పెళ్ళిచూపులకు కూడా కూర్చోను."

"ఇదేమి చోద్యమే ఎందుకే—' తల్లి దీర్ఘాలు తీసింది.

ఏ భావమూ ప్రకటించకుండా అంది అనసూయ.

"నాకు భయంకరమైన రోగం వుంది."

ఆమెను డాక్టరు దగ్గరకు తీసుకువెళ్ళారు



డాక్టర్ "ఎస్.ఏ.డీ" తో ఎబనార్మాలిటీ డిటెక్టెడ్" అని రాసిచ్చాడు.

వాళ్ళకు అంతుపట్టలేదు.

ఎవరినైనా ఇష్టపడిందా!!! ప్రేమలో తిరస్కరింపబడిందా? రహస్యంగా కాలేజీలో వాకబు చేసారు.

"ANASUYA IS NO NONSENSE GIRL"అన్నాడు ప్రిన్సిపాల్!

అయితే కారణం ఏమిటి?

అనసూయకు బంగారంలాంటి సంబంధం వచ్చింది. వరుడు రైల్వే ఉద్యోగి. సెంట్రల్ గవర్నమెంటు....ఆశపడ్డారు, అనసూయ అమ్మా, నాన్నా.

ముందు గది ఖాళీ చేసి పెళ్ళి చూపులకు ఏర్పాటు చేసారు.

పెళ్ళివాళ్ళు నలుగురయిదుగురున్నారు....

ప్రశ్నలు అయిన తర్వాత పెళ్ళివాళ్ళు లేచారు—వెళ్ళే వుద్దేశంతో.

"ఆగండి బాబూ! కాఫీ ఫలహారాలు వచ్చేస్తున్నాయి." అన్నాడు అనసూయ తండ్రి.

ఇంకా కొంతసేపుంచితే, అనసూయ అతనంటే ఇష్టం చూపుతుందేమో అని ఆయన ఆశ.

ఆమెను పరిశీలనగా చూసాడు, ఆయన.

అదే నిరాసక్తత! అదే నిర్లిప్తత!!

కాఫీ, టిఫిన్లు అవుతున్నాయి.

అప్పుడు.....

మాటకు శక్తివుంటుంది.....చాలాసార్లు అది వృధా అయిపోతుంటుంది. ఒక్కోసారి

మాట ఆటంబాంబు కన్నా పవర్‌ఫుల్‌గా పనిచేస్తుంది.

భారతంలో ధర్మరాజు—"అశ్వథామ హతః" అనకపోయుంటే? హనుమంతుడు సీతను అశోకవనంలో చూసి రాముని సమీపించి "చూచితి సీతను" అనకుండా "సీతను చూచితి" అని వుంటే? ఆ రెండో పదం వచ్చేవరకు, ఏ భర్త అయినా పడే వేదన వర్ణనాతీతం. ఆ ఉద్వేగం భరించరానిది.

అటువంటి మాటే, నడివయస్సు స్త్రీలలో ఒకామె అంది.

"ఒరే! కాంతారావూ! నువ్వేమయినా అడగవా?"

"ఆ అవసరం లేదక్కా"....కాంతారావనబడే ఆ పెళ్ళి కొడుకన్నాడు.

ఆ తొమ్మిది అక్షరాల వాడిగల తూటాల్లా అనసూయను తాకాయి.

సూటిగా చూసిందామె—కాంతారావును

కళ్ళలో విరాసక్తత—నిర్లిప్తత, గ్రీష్మతాపానికి ఇగిరిపోయే తుషార బిందువులా కరిగిపోయింది.

గాలి తగిలితే రెప్పిపోయే కొడెవాసులా ఆమె తల ఎత్తింది.

కాంతారావును చూసింది.

కాంతారావు ఆమెను చూసాడు.

మొదటిసారి కళ్ళు కళ్ళు కలుసుకున్నాయి.

ఒకే క్షణ కాలం—చాలది—అనసూయకు.

వాళ్ళు వెళ్ళిపోయారు.

"పిల్లవాడు నచ్చాడా" అని అనసూయను ఎవరూ అడగలేదు. భయం—ఆమె వద్దంటుందేమోనని.

పని పాటాలేని ఓ ముసలాయన అనసూయ తలమీద చెయ్యివేసి, బోసినోటితో అన్నాడు.

"అమ్మాయ్! ఇంతకీ నచ్చినట్టేనా!" అన్నాడు.

"అవును! తాతయ్యా! బాగా నచ్చాడు—" అంది అనసూయ.

"హా" అని పడిపోయారు అనసూయ స్నేహితురాళ్ళు.

ఖాళీ ప్లేట్లు తీస్తున్న అనసూయ తల్లి అప్రయత్నంగా అవి జారవిడిచింది.

బయటకు పరుగెత్తింది—భర్తకు ఆ విషయం చెబుదామని. మొహం వేలాడేసుకుని వస్తున్న ఆయన్ను చూసి అంది.

"అమ్మాయి నచ్చిందంట"—అంది లోపలకు రాగానే.

"ఆ—" అని ఆగి, "అందుకేనేమో ఇలా అయింది" అన్నాడు ఫుస్సురంటూ.

"ఏం! వాళ్ళకి నేను నచ్చలేదా నాన్నా?" అనసూయ అడిగింది.

"అది కాదమ్మా! చాలా అడుగుతున్నారు?" బాధపడుతూ అన్నాడు.

"నాన్నా! ఏమైనా చెయ్యి—ఏదైనా అమ్మెయి. ఈ పెళ్ళి ఆగడానికి వీల్లేదు".

పిడుగుల్లా వినబడ్డాయి అనసూయ మాటలు.

కన్‌ఫ్యూజయిపోయిన ఆమె తల్లిదండ్రులు స్థాణువులా అయిపోయారు.

* * * *

దశాబ్దాల నిశ్శబ్దం అనంతరం, నెమ్మదిగా రగులుతుంది ఆ పర్వతం.

అదే పరిస్థితిలో వుంది అనసూయ.

ఆ అగ్నికి అట్టడుగున లావాలా వున్న ఆ రహస్యం ఆమె గొంతు వరకు వచ్చింది.

"ఆపరేషన్స్ రీసెర్చి" పీరియడ్ ఎప్పుడూ లేటవుతుంది. "సింప్లెక్స్ మెథడ్స్"—ట్రాన్స్‌పోర్టేషన్ మోడల్స్—"నెట్ వర్కింగ్" చేస్తూ, డిస్కస్ చేస్తూ వుంటే టైమే తెలియదు. ఆ రోజు కాలేజీలో ప్రైవేట్ క్లాసు!

రాత్రి తొమ్మిది దాటిపోయింది.......

ఆకాశం మబ్బు పట్టివుంది.....

అక్కడొకటి, ఇక్కడొకటి దీపాలు, నీరసంగా, పేలవంగా వెలుగుతున్నాయి.

లోకల్ ఎక్కడానికి రైలుస్టేషనుకు వచ్చింది.

ప్లాట్‌ఫాం ఖాళీగా ఉంది.

ఆఖరి లోకల్ అది.

రైలు పెట్టెలన్నీ ఖాళీగా వున్నాయి.

ఒకదానిలో ఎక్కింది.

మరీ మసగ్గా వెలుగుతోంది ఒకే ఒక్కదీపం.

ఆమె తర్వాత నలుగురు ఎక్కారు. రైల్వే వుద్యోగుల్లా వున్నారు. ఒక్కొక్క లైటు దగ్గరా ఆగి బల్బులు సరి చేస్తూ వున్నారు.


"ఠః బల్బులు వెలగవు—రేపు కొత్తవి వేద్దాం" అనుకుంటున్నారు. అనసూయ ఎక్కినచోట ఆ నలుగురూ గుమిగూడారు.

"నెట్‌వర్క్" కాంప్లికేషన్స్ ఆలోచిస్తున్న అనసూయ గమనించలేదు, వాళ్ళు లైటు తీసేసారు. ఎవరో ఆమెను పొదివి పట్టుకున్నారు.

తర్వాత ఏం జరిగిందో తెలియలేదు.

రైలు సికింద్రాబాదుకు వచ్చేసరికి అంతా అయిపోయింది.

కుండపోతగా వర్షం....అవమానం, దుఃఖం, అసహాయత, ఆ వర్షంతో పాటే కురిసాయి.



దిగ్భ్రాంతికి లోనైన ఆమె వర్షంలో అలాగే తడుచుకుంటూ వెళ్ళిపోయింది, ఇంటికి.

"ఒరే ! నే చూసుకుంటా— మీరు వెళ్ళండి—డబ్బులు రేపిస్తా" అన్నమాట పదే పదే వినపడుతోంది. తనను రాక్షస కౌగిలిలో బిగిస్తూ అన్న ఆ మాట.

అతనెవరో అంతకు ముందు చూడలేదు

మనోకుహరంలో ఆ మాటలు శిలాక్షరాలుగా చెక్కబడ్డాయి.

ఆ గొంతు—అదీ జన్మ మారినా మరువలేదు.

సుస్మితమైన పువ్వులాటి అనసూయ పాషాణంలా మారింది.

రావణాసురిడి రవంలా ఆ గొంతు అన్వేషిస్తూనే వుంది ఇన్నాళ్ళూ ఆ గొంతు— అన్వేషిస్తూనే వుంది. ఇన్నాళ్ళూ—ఆ గొంతు స్వంతదారు గురించి.

ఎన్నో ప్రయత్నాలు—

ఎన్నెన్నో ఆలోచనలు—

ఆఖరికి దొరికింది—పెళ్ళి చూపులో.

"1. ఆ అవసరం లేదు—2. ఒరే! నే చూసుకుంటా—మీరు వెళ్ళండి—" రెండూ ఒకే గొంతునుంచి వచ్చాయి.

పెళ్ళికొడుకు కాంతారావు గొంతునుంచి! కాంతారావు రేపిస్ట్! కాంతారావు రైల్వేలో నేగా పని చేస్తుంట.

* * * *

కాంతారావుతో అనసూయ పెళ్ళి అయిపోయింది.

అనసూయ మనసు ఆమెను వెక్కిరించింది. "నిన్ను భరింపరాని మానసిక క్షోభకు గురిచేసాడు. పెళ్ళికాని ఆడపిల్ల ఇష్టంలేని కన్నెతల్లిగా ఎక్కడ మారతావో అని కొన్ని లక్షల క్షణాల ఆవేదన చెందావు. నెలలోపల ఆ భయంపోయినా, శిలాక్షర సదృశ్యమైన మనస్తాపం, వ్యధ కాలానికి తొందరగా అరిగి, కరిగి పోవుకదా—ఎలా పెళ్ళాడావు వాడిని?" అని.

ఆ రాక్షసుడిపై ఎలా పగ తీర్చుకోవడం? అది ఆమె ఆలోచన. ఎలా?ఎలా?

న్యాయవ్యవస్థ ఎప్పుడో జరిగిన దానికి సాక్ష్యం కావాలంటుంది.

ఇలా నిస్సహాయంగా వుండి పోవలసిందేనా! అంతకుముందే నిర్ణయించుకుంది ఆమె.

నిర్లిప్తంగా శోభనం గదిలో ప్రవేశించిన అనసూయకు నవ్వుతూ కనుపించాడు కాంతారావు.

రావణుడి నవ్వు!

ఆ రావణుడ్ని శిక్షించడానికి రాముడున్నాడు—కావి తనకు.

డాక్టర్ రామప్రకాశం! తనతోపాటే ఇంటరు వరకు చదువుకుంది. ఇప్పుడు డాక్టర్. ఎం.ఎస్. కోసం ప్రయత్నిస్తోంది. రగిలే అగ్నిజ్వాల రామప్రకాశానికి కొత్తకాదు. మెడికల్ జూరిస్ ప్రూడెన్స్‌లో ఎన్నో కేసులు పేగిపోవడం చూసింది డాక్టర్ రామప్రకాశం.

మొదటి కలయిక సగం తాగిన పాలగ్లాసుతో మొదలవుతుంది. అది అనసూయ పాలిట విషం.

కాంతారావు తెల్లటిపాలు, చక్కెర కలిపి

నవి, గటా గటా త్రాగాడు. కొంచెం మిగిల్చి, అనసూయకిచ్చాడు.

పెదాలు తడుపుకుని "ప్చ్" అని తృప్తిగా చూసాడు ఆమె వైపు.

"పాలు తాగడం అయిందిగా—ఇక...." అన్నాడు కాంతారావు.

"ఇప్పుడు మీకు తెలిసిన వ్యక్తో, తెలియని వ్యక్తో వచ్చి "ఒరే ! నేను చూసుకుంటా —నువ్వెళ్ళరా" అంటే మీరేం చేస్తారు" అనసూయ కాంతారావును సూటిగా చూస్తూ అంది.

ఉలిక్కిపడ్డాడు కాంతారావు—"ఏమిటి నువ్వంటున్నది?"

నిప్పులు కురిసేటట్టు చూస్తూ అంది అనసూయ—"కొన్ని నెలల క్రితం, లోకల్ రైల్లో, రాత్రి ఆఖరి రైల్లో, నువ్వు అన్నమాట"

"ఏ.....ఏ....నేను....నేను.....ఏం చేశాను."

"కంగారు పడకు—దానికి ఏ సాక్ష్యమూ లేదు....కాని చేసిన పాపం చెడని పదార్థం అని" రామ్మప్రకాశం! ఇలా రావే" అని పిలిచింది, అనసూయ.

"ఎవరీ అమ్మాయి....ఆ పెళ్ళిలో నీ పక్కన తోటి పెళ్ళికూతురిలా కూచుంది కదూ".


"అవును—ఇది డాక్టరు నీ రోగానికి చక్కటి మందేస్తుంది. పాముకు కోరలు, తేలుకు కొండె విషానికి నిలయాలు. వీటిని తీసేస్తే నిర్వీర్యమవుతాయి. నీకు అలాగే చేస్తుంది. కరిగించిన సీసంలా కక్కిన నీ దుష్టాంగాన్ని "కట్" చేస్తానంటుంది. పైదిపై నువ్విప్పుడు తాగిన పాలల్లో మత్తుమందు కలిపింది. నువ్వు కళ్ళు తెరిచేసరికి నువ్వు ఫేష్టీ ఫేష్టీగా మారతావు. చలనం లేని శరీరాంగం".

"ఏయ్! మోసం! నేను నీకు మొగుడ్ని. నేను ఫేష్టీ అయితే నీకే నష్టం."

"నాకే కష్టమూ లేదు అలా అయితేనేగాని నా అగ్గి చల్లారదు."

## హెన్రీ నీకారు

"ప్రపంచంలో తొలిసారిగా ఇంజను డ్రైవరు ఉన్న కారును హెన్రీ తీసుకువచ్చి, దాన్ని డెట్రాయిట్ వీధుల్లో నడిపిస్తుంటే ప్రజలు పిచ్చోడు అన్నారు. అయినా పట్టువదలని విక్రమార్కుడిలా సాగించిన ప్రయత్నం ఫలితమే *1902*లో కార్లు సక్రమంగా రూపుదిద్దుకున్నాయి.



- శ్రీ

లేచిన కాంతారావు "దఢీ"మని పడిపోయాడు.

రామప్రకాశం కాంతారావుకి ఒక ఇంజక్షన్ ఇచ్చి అంది.

"ఏయ్ అనసూయా! చాలా రిస్క్ తీసుకుంటున్నావ్.

కొత్తగా పెళ్ళయిన దానివి. ఇంత సాహసమా?"

"రామా! అదికాదే! నాకు క్రమశిక్షణ మొదటినుంచి చాలా ఇష్టం. అది ఇతనికి లేదు. నేననుభవించిన నెలల తరబడి క్షోభను ఇతనూ అనుభవించాలి...."

"సరే! అలాగే మూడు రోజుల తర్వాత నిజం చెప్పేయ్! అప్పటికి తను చేసిన పనికి పశ్చాత్తాపపడతాడు. ఈ మూడు రోజులు తన మగసిరి పోయిందనే అనుకుంటాడుఫ ఎవరికీ చెప్పుకోలేడు. ఈ మూడు రోజులు బయటకు ఎలాగు వెళ్ళనివ్వరు. వాళ్ళ వాళ్ళు మీ వాళ్ళు ఆ తర్వాత క్షమించెయ్యి. ఈ ఇంజక్షన్ పవర్ అంతవరకే" రామప్రకాశం వెళ్ళిపోయింది.

తెల్లవారు ఝామున తెలివి వచ్చింది కాంతారావుకి. కళ్ళు తెరిచి అన్నాడు "నన్ను క్షమించు మరో జన్మలో కూడా ఇలా చెయ్యను".

అనసూయ అతని వైపు ఏ భావమూ వ్యక్తం చేయకుండా, చూసి అంది.

"సారీ—ఇవాళ కాదు—మూడు రోజుల తర్వాత" అని కొంగుచాటున చిన్నినవ్వు నవ్వుకుంది.

మంచుకొండల మాటునుంచి, తన నిస్తేజానికి సిగ్గుపడుతూ ఉదయిస్తున్న సూర్యుడిలా వుందా నవ్వు.

